ప్రశ్న: ఒక వ్యక్తి (మరి ముఖ్యముగా ఒక క్రైస్తవుడు) హిందూత్వమునకు మారుటకు సాధ్యపడుతుందా? అట్లయినచో దానిని ఎట్లా చేయుదురు?

జవాబు: ఇది సాధ్యపడుతుందా? యేసు బోధలనుండి మరియు బైబిలును చూచినట్లైతే తప్పకుండ ఇది సాధ్యమే! ఆసక్తికరమైన ప్రశ్నయేమిటంటే, " యేసునందు విశ్వసించని లేక యేసును హృదయపూర్వకముగా వెంబడించాలని ఆశలేని వ్యక్తి క్రైస్తవుడుగా జీవించుటకు సాధ్యపడుతుందా? " దీనికి జవాబు ఖచ్చితంగా " సాధ్యపడదు. " యేసు ఎప్పుడునూ ఒక వ్యక్తిని ఆయనను వెంబడించుటకు బలవంతముచేయలేదు. ఆయన ఆహ్వానము ఎప్పుడునూ కేవలము ఆహ్వానముపైననే ఆధారపడిఉంటుంది. ఉదాహరణకు యోహాను 7 : 37లో ఆయన ఈ విధంగా చెప్పుచున్నాడు, " ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. " వాస్తవానికి ఒక వ్యక్తి తన పూర్తి మరియు సంపూర్ణాంగీకారముతో మాత్రమే తప్ప క్రైస్తవుడుగా ఉండుటకు సాధ్యపడదు. ఎవరునూ క్రైస్తవుడుగా జన్మించలేడు లేక క్రైస్తవుడుగా ఉండుటకు బలవంతముచేయబడలేడు. మనుష్యులను బలవంతముచేసే కొందరు వ్యక్తులున్ననూ, వారు చేయుచున్నది తప్పేయగును. యేసు ప్రజలు తన్ను ఉత్తుత్త మరియు విలువలేని కారణములనుబట్టి వెంబడించకుండులాగున ఎంతో జాగ్రత్తపడెను. ఉదాహరణకు మత్తయి16:24లో ఆయన ఈ విధంగా చెప్పుచున్నాడు, " ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల, తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింప వలెను. " ఆయన చెప్పినదేమనగా ఒక వ్యక్తి ప్రతిదినము యేసుకొరకు తన ప్రాణమునిచ్చుటకు అంగీకరించేంత నమ్మకము మరియు ప్రేమ యేసులో అతనికి తప్పక కలిగియుండాలి. యేసును వెంబడించాలనే కోరికలేని వ్యక్తి ఈ విధంగా చేయుట ఊహించుటకు చాల కష్టతరమైనది.

ఇది వినుటకు కొంతమందికి ఆశ్చర్యాన్ని కల్గించవచ్చును, కాని క్రైస్తవుడుగా జన్మించుట అసాధ్యము. క్రైస్తవుడుగా ఉండుట అనేది మనఃపూర్వకముగా మరియు ఐచ్ఛికముగా చేసే ఒక ఒప్పుకోలు మరియు అంగీకారమునకు సంబంధించినది. యేసును వెంబడించుటకు ఒక వ్యక్తి సంపూర్తిగా మరియు

ఐచ్ఛికముగా అంగీకరించకపోతే, ఆ వ్యక్తి యేసుకు నిజమైన శిష్యుడు కానేరడు. దీనికి కారణమేమనగా యేసును వెంబడించుటకు ఒక వ్యక్తియొక్క దృఢసకల్పము మరియు మానసిక అంగీకారము అవసరము. ఇది క్రైస్తవ్యముయొక్క మతసంబంధమైన బూటకము అనే ఆలోచనను పటాపంచలుచేస్తుంది. కొంతమంది హిందువులు క్రైస్తవ్యము అమెరికా దేశీయులది లేక యూరోపియన్ దేశీయులది అని అనుకొందురు. ఒక ప్రత్యేక స్థలములో జన్మించినంత మాత్రాన ఒక గుంపుకుచెందిన ప్రజలు క్రైస్తవులవుతారనే ఈ ఆలోచన యేసు బోధలకు కేవలము పూర్తిగా వ్యతిరేకమైనది.

ప్రజలతో మాట్లాడి వారిని యేసును వెంబడించుటకు ఆలోచించుమని అడిగే క్రైస్తవులు తప్పక ఉన్నారు. ప్రజలతో వారి నమ్మకాలనుగూర్చి వివరించి, ప్రజల మనసులను యేసువైపు త్రిప్పుటకు చేయులాగున క్రైస్తవులను ప్రేరేపించుటకు యేసు బోధలలో చాల బలమైన కారణమున్నది. క్రైస్తవులు ప్రజలతో వివాదమాడి ఆయననుగురించి ఆలోచించుమని అడుగుటకు కోరుదురు. కాని ఒక వ్యక్తి క్రైస్తవుడుగా ఉండుటకు ఎవరును అతనిని బలవంతముచేయలేరు మరియు ఎవరునూ ఆ విధంగా ఎప్పుడునూ ప్రయత్నించకూడదు అనే సత్యము ఎప్పటికినీ ఆలాగేయుండును.

ఒక వ్యక్తి ఏ విధంగా మార్పును వెంటాడగలడు? మీకు ఒక ఆచారరీతిగా లేక బాహ్యరీతిగా సమాధానిచ్చేబదులు అన్నిటికంటె మంచి మార్గమేమిటంటే నీ మనసు మరియు నీ సంకల్పము. ఏది సత్యమో, ప్రసంశనీయమైనదో, శ్రేష్ఠమైనదో, ఉత్తమమైనదో, సరియైనదో మరియు పవిత్రమైనదో దానిని వెంటాడుము. ఈ విషయాలను తెలివితోను, జ్ఞానముతోను వెంటాడుము.

వైయట్ రాబర్ట్సన్.